## రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని

# వేగవంతం చేయాలి


- రేషన్ కార్డులు దరఖాస్తుల పరిశీలనను పూర్తిచేయాలి
- పేదలతో కలిసి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు భోజనం చేయాలి
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 4** రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం, హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈదృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కిలో బియ్యానికి రూ.40కి పైగా వెచ్చించి ప్రజలకు ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ70 నుంచి 80 శాతం వరకు ఆబియ్యాన్ని ప్రజలు తినేది కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేశారని, దీన్ని గమనించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయ వంతం అవుతుందని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందన్నారు. రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా రవాణాను వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి, సన్న బియ్యం రవాణాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈనెల6న శ్రీరామ నవమి సందర్భంగా సీఎం భద్రాచలం రానున్నారని, సన్న బియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి భోజనం చేస్తారని మంత్రి వెల్లడించారు. జిల్లా స్థాయిలో కూడా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నత ఆదికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తోన్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి, 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ఆహారభద్రతకార్డుదారులకు ఉచితంగాపంపిణీ చేస్తున్నామని, ఈమేరకు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలి ఆన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ,సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా ప్రారంభించామని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీకారణంగా రేషన్దుకాణాల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగిపోతున్నందున బియ్యం రవాణాను వేగవంతం చేయాలని, రేషన్ దుకాణాల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉండాలని సూచించారు. సంచుల కొరత ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. సన్న బియ్యం పంపిణీపై ప్రభుత్వ చిత్తశుద్ధి చాటేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. జిల్లాలో మొత్తం (335) రేషన్ దుకాణాలున్నాయని, మొత్తం (1,61,264) ఆహారభద్రత కార్డులు%శీ%డగా (4,95,294) మంది లబ్ధిదారులున్నారని వివరించారు. వీరందరికీ మొత్తం (3,151) మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సన్న బియ్యం రవాణాను, నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని ఆన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీసీఎస్ఓ సరస్వతి, డీఎం సీఎస్ హాతీరామ్, తదితరులు పాల్గొన్నారు.







# నవభూమి వరంగల్

అనుబంధం

05 ఏప్రిల్,2025 శనివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


## బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి

# నిర్మాణం వెంటనే చేపట్టాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు
- కరపత్రాలు ఆవిష్కరించిన సిపిఎం నాయకులు




**జనగామ నవభూమి ప్రతినిది ఏప్రియల్ 4** పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మాణం జరుగుతున్న బైపాస్ రోడ్లో అండర్పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రజలకు మేలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పట్టణ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది ఈసమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు ముఖ్యఅతిథిగాపాల్గొనిమాట్లాడారు. ఈనెల సోమవారం 7వ తేదిన బాణాపురం దీక్ష శిబిరం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రజలు సహకరించి విజయ వంతంచేయవాలనికోరారు. గత 68రోజులుగా రిలేనిరాహార దీక్షలు జరుగుతున్న సంబంధిత అధికారులు ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు అభివృద్ధి పేరుతో ప్రజలకు నష్టం చేయొద్దని విమర్శించారు సుమారు 10,000 మందికి ఉపయోగపడే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం సరైనది కాదన్నారు ఇప్పటికే అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకపోవడంతో పాటు అన్ని రాజకీయ పార్టీల సహకారం కూడా కోరడం జరిగిందని ఆన్నారు అదే సందర్భంగా భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చి బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది అన్నారు అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం నుంచి స్పందన లేకపోవడం వలన మూడో విడత మొదటి రెండు ఇందిరమ్మ కాలనీలకు ఎసిరెడ్డి నగర్ మూడో విడత ఇందిరమ్మ కాలనీ ఎల్లంల సిద్ధంకి చౌదరి పెల్లి పెద్ద రామ చర్ల పోచన్నపేట శ్రీనివాసపురం గుండ్ల గూడెం వెళ్లే గ్రామాల ప్రజలకు ఇబ్బందులు జరుగుతాయని చెప్పిన అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు అందుకే ఈ ఈ ప్రాంత ప్రజలందరిని సమీకరించి ఈనెల7వ తేదీన పాదయాత్ర కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తు న్నామని ప్రభుత్వం అధికారులు దిగివచ్చి స్పష్టమైన ప్రకటన చేయకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్,మండల కార్యదర్శి బోడ నరేందర్ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం పందిళ్ళ కళ్యాణి మంగ బీరయ్య నాయకులు గుండె మల్లేష్ గాడి శివ ధరావత్ మహేందర్ భూనాద్రి వెంకటేష్ ఎర్ర రజిత కమల బూడిది సంపత్ పసలాది హరీష్ రాజు సుధాకర్ అంజమ్మ బాలస్వామి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల సీట్లు సాధించిన గౌతమ్ మోడల్ పాఠశాల విద్యార్థులు



**మహాముత్తారం ఏప్రిల్ 4 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని గౌతమ్ మోడల్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు గురుకుల పాఠశాలలో 5వ తరగతి సీట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ వల్లపురెడ్డి రామచంద్రారెడ్డి తెలియజేశారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గురుకుల 5వ తరగతి ఫలితాలలో తమ పాఠశాలకు చెందిన తలారి శ్రీవర్షిత , మండల స్నిగ్ధ సంస్కృతి, కల్వచర్ల సాహిత్య అనే ముగ్గురు విద్యార్థులు ప్రభుత్వ గురుకుల సీట్లు సాధించడం విద్యార్థుల భవిష్యత్తుకు పునాదని ప్రిన్సిపాల్ అన్నారు. కష్టపడి చదివి అత్యంత ప్రతిభ కనబరిచి గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ వల్లపు రెడ్డి సౌజన్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## మహబూబాబాద్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు: ట్రాఫిక్ ఎస్ఐ నేతృత్వంలో వాహన తనిఖీలు

**మహబూబాబాద్ ఏప్రియల్ 04, నవభూమి :** మహబూబాబాద్ పట్టణంలోని మదర్ థెరిసా సెంటర్ వద్ద శుక్రవారం ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ట్రాఫిక్ ఎస్ఐ డి. నాగేశ్వరరావు నేతృత్వంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి. నాగేశ్వరరావు మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రమాదాలు నివారించేందుకు, ప్రజలలో ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ తనిఖీలు నిర్వహించామ ని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారు ప్రమాదాలకు కారణమవుతున్న నేపథ్యంలో బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలను ఆపి డాక్యుమెంట్లు, డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్ల వినియోగం వంటి అంశాలపై సోదాలు నిర్వహించారు.. ఈ తనిఖీలపై ప్రజల నుంచి సానుకూల స్పందన లభించింది. పౌరుల సహకారంతో తనిఖీలు విజయవంతంగా నిర్వహించగలిగామని ఎస్ఐ తెలిపారు. ఇలాంటి తనిఖీలు పౌరుల భద్రతకు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, బాధ్యతగా ప్రవర్తించాలని ప్రజలకు ఎస్ఐ సూచించారు.





# కేంద్ర రైల్వే శాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ

- వరంగల్ నుండి హైదరాబాద్ వరకు పుష్-పుల్ రైలు సర్వీసును ప్రారంభించాలి
- ప్రయాణికుల సౌకర్యం కొరకు బోగీల సంఖ్యను పెంచాలని కోరిన ఎంపీ
- పుష్-పుల్ రైలు వరంగల్ నుండి ప్రారంభిస్తే వేలాదిమంది ప్రయాణికులకు లబ్ధి
- ప్రస్తుతం కాజీపేటలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి
- ఎంపీ ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే మంత్రి



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 4** కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పుష్ -పుల్ రైలును వరంగల్ నుండి హైదరాబాద్ వరకు నడపాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరారు. వరంగల్ నుండి నిత్యం వేలాది మంది ప్రయాణికులు విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ కూలీలు, కార్మికులు వారి ప్రయాణ అవసరాల కోసం రైలు సేవలపై ఆధార పడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం వరంగల్ నుండి హైదరాబాద్ మార్గంలో నడిచే చాలా ఎక్స్‌ప్రెస్ ప్యాసింజర్ రైళ్లలో సాధారణ కంపార్ట్‌మెంట్లు కిక్కిరిసి ఉండటంతో ప్రయాణికులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. చాలా మంది ప్రయాణికులు రిజర్వ్ చేసిన టిక్కెట్లను కొనుగోలు చేయడం ఆర్టీసీబస్సులపై ఆధార పడడంతో ముఖ్యంగా బలహీన వర్గాల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలియజేశారు. వరంగల్ హైదరాబాద్ మధ్య పుష్-పుల్ లోకల్ రైలు సర్వీసును తక్షణమే ప్రారంభించడంతో పాటు ప్రయాణికుల సౌకర్యం కొరకు బోగీల సంఖ్యను పెంచాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అభ్యర్థించారు. కాజీపేట లోకో రన్నింగ్ డిపో ఉద్యోగులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, ప్రస్తుతం కాజీపేటలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ చేయాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించి నట్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

### చెన్నూరు రిజర్వాయర్ భూ నిర్వాసితుల న్యాయంకై

# మంత్రి ఉత్తమ్‌ని కలిసిన ఎమ్మెల్యే

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 04** హైదరాబాద్ : రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా..ఎమ్మెల్యే మామిడాల యశాస్విని రెడ్డి,పాలకుర్తి మండలంలోని చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు మిగిలిన ?25 కోట్ల పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణం వల్ల బహుళ గ్రామాలు ప్రభావితమయ్యాయి. భూములు కోల్పోయిన రైతులు, నిర్వాసితులు తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. బాధిత రైతులకు అందాల్సిన పరిహారం ఇప్పటికీ పూర్తి స్థాయిలో అందలేదు. ప్రభుత్వం తక్షణమే మిగిలిన ?25 కోట్లు విడుదల చేయాలని ఈసందర్భంగా మంత్రిని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూ నిర్వాసితుల సమస్యలను స్పష్టంగా వివరించారు. ప్రభుత్వం నుండి త్వరగా న్యాయం జరగాలని,నిర్వాసితుల కుటుంబాలు నష్టపోకుండా, తగిన పరిహారం అందించాలి. వారు సకాలంలో న్యాయమైన పరిహారం పొందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించనున్నట్లు హామీ ఇచ్చారు. వీలైనంత త్వరగా పరిహారం విడుదలకు సంబంధిత అధికారులను ఆదేశిస్తామని తెలిపారు.

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి



# 5 నుంచి వరంగల్‌లో బ్రహ్మోత్సవాలు

**వరంగల్ నవభూమి:** వరంగల్‌లో ఈ నెల 5 నుంచి 28వ తేదీ వరకు జరుగనున్న శ్రీదేవి, భూదేవి, నీశాదేవి సహిత గోవిందరాజస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను స్థానిక డివిజన్ కార్పోరేటర్ సీహెచ్ అనిల్‌కుమార్, ఆలయ కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. శుక్రవారం ఆలయ ఆవరణలో ఆలయ కార్యనిర్వహణాధికారి మిట్టపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యక్రమం జరిగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలిరోజు ఎదురుకోలు ఉత్సవం, , 8న మధ్నాహ్నం 12గంటలకు తిరుకళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. 12న ఎడ్ల బండ్లతో శోభాయాత్ర , 13న పెద్ద రథోత్సవం , 18న దీపోత్సవం, పుష్పయాగం లాంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పార్కింగ్ నిర్వహణకు, కొబ్బరికాయలు, ప్రసాదాలు అమ్మకాలకు టెండర్లు నిర్వహించగా ఔత్సాహికుల నుంచి సరైన స్పందన రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మిట్టపల్లి భాస్కర్ అన్నారు.



# అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

## మహాత్మాగాంధీ,అంబేద్కర్‌ల రాజ్యాంగాలను గౌరవించుదాం

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి

**కాటారం,ఏప్రిల్ 4 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం కొత్తపల్లి,అంకుశాపూర్,మేడిపల్లి,( బస్వాపూర్) గ్రామాలలో ఏఐసీసీ,టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు శుక్రవారం రోజున జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తపల్లి,అంకుశాపూర్,మేడిపల్లి (బస్వాపూర్) గ్రామాలలో పుర వీధుల్లో తిరుగుతూ జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు..మహాత్మాగాంధీ,అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అని పేర్కొన్నారు.ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందన్నారు.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు,ఎస్టీ సెల్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కోనోకార్పస్ చెట్లను తొలిగించాలన్న నవభూమి పత్రిక వార్తకు స్పందన



నవభూమి

మండల ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్న

కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి

◆ మండల సామాజిక కార్యకర్త గంధం రాజేష్

epaper.navabhoomi.in
08 Mar 2025 - Page 3

**మహాముత్తారం ఏప్రిల్ 4 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్న కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని నవభూమి పత్రికలో ఇది వరకే వార్త ప్రచురించగా అధికారులు స్పందించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కోనోకార్పస్ చెట్ల గూర్చి మాట్లాడుతూ..తన దృష్టికి పర్యావరణ శాస్త్రవేత్తలు, పలు సంఘాల నాయకులు తీసుకువచ్చారని వెంటనే రాష్ట్రంలో కోనోకార్పస్ చెట్లను తొలగించాలని ఆయన ప్రభుత్వానికి సూచన చేశారు. ఈ చెట్ల వలన అనారోగ్య సమస్యలైన జలుబు, దగ్గు, జ్వరం, శ్వాసకోశ వ్యాధులు తలెత్తుతున్నయన్నారు. కాగా మహాముత్తారం మండల కేంద్రంలోని రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను గ్రామపంచాయతీ కార్యదర్శి వారి సిబ్బందితో తొలిగించారు.



# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 4** ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సూచించారు.శుక్రవారం, జిల్లా కేంద్రంలోని పురపాలిక కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించి,ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణపై ఆకస్మిక తనిఖీ చేసి,సమీక్షించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లేఅవుట్ క్రమ బద్ధీకరణకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అప్రోచ్ రోడ్ ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలించాలన్నారు. పట్టణ ప్రణాళికఅధికారులు ముందుగాఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సంబంధిత భూములను గుర్తించాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈతనిఖీలో అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్

## జిల్లా కలెక్టర్ ఏన్నికల అధికారి, రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 4** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లా సమీకృత కార్యాలయాల భవనసముదాయంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి, రిజ్వాన్ బాషా షేక్ శుక్రవార సందర్శించి పరిశీలించారు.ఈసందర్భంగా భద్రతా నమోదు పుస్తకం సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్య వేక్షించారు.భద్రతా ప్రమాణాలను కట్టు దిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జనగామ ఆర్డీఓ గోపీరాం, తహసీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఇతర ఎన్నికల సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

# నేడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి డాక్టర్,బి.విక్రమ్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 4** డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నేడు(శనివారం) ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమాధికారి డాక్టర్ బి.విక్రమ్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని ఆర్.అండ్.బి. అతిధి గృహం వద్ద శనివారం ఉదయం 10గంటలకు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించడం జరుగుతుందని, ఈవేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# దేవుడి కోడెకు ఘనంగా అంతిమ సంస్కారాలు.. ప్రత్యేక పూజలు, డప్పు చప్పుళ్లతో ఊరేగింపు







**నర్సింహులపేట, నవభూమి:** రైతులు తమ కుటుంబ సభ్యులతో సమానంగా పశువులను ఎద్దు ఆవులను పెంచుకుంటారు. తాను తిన్న తినకపోయినా పశువులకు మాత్రం సమయానికి గడ్డి వేయడం, నీళ్లు పెట్టడం చేస్తారు. విశ్వాసం, నమ్మకానికి నందిగా వ్యవసాయంలో తోడుగా ఉండే ఎద్దును భగవంతుడి స్వరూపంగా భావిస్తుంటారు. తమ ఇంట్లో సొంత సభ్యుడిలా ప్రేమగా చూసుకుంటారు. ఒక రోజు కనపడకపోతే అల్లాడిపోతుంటారు. మూగజీవాలు చనిపోయినప్పుడు ఆ కుటుంబ సభ్యులు పడే ఆవేదన ఇంతా ఇంతా కాదు. కొంతమంది తమ పశువులకు అంతిమ సంస్కారాలు నిర్వహిస్తారు. ఇలాంటి ఘటనే మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని రూప్లాతండా జీపీ పరిధి బీల్యా తండాలో జరిగింది. వృద్ధాప్యం కారణంగా దేవుడి కోడె చనిపోవడంతో డప్పు చప్పుళ్లు, డీజే నృత్యాలతో అంత్యక్రియలు నిర్వహించారు.బీల్యా తండాకు చెందిన కస్నానాయక్ అనే వ్యక్తి 22 ఏళ్ల క్రితం తన తండ్రి బీల్యానాయక్ పేరితో కోడెను (దేవుడి కోడె) ఊరు కోసం ఇచ్చారు. వృద్ధాప్యం కారణంగా అది గురువారం చనిపోయింది. దీంతో తండావాసులు నీళ్లు ఆరగిస్తూ, డీజే నృత్యాలతో ఊరేగించారు. అనంతరం తండాలో ఉన్న బీల్యానాయక్ గుడి వద్దే దానిని ఖననం చేశారు. శుక్రవారం ఉదయం గిరిజన సాంప్రదాయాల ప్రకారం బోగు బందారు (నెయ్యితో ప్రత్యేకంగా తయారు చేసిన వంటకం) కార్యక్రమాన్ని నిర్వహించి అన్నదానం చేశారు. తండావాసులంతా వ్యవసాయ పనులకు వెళ్లకుండా మనిషి చనిపోయిన దాని కంటే ఎక్కువగా అందరూ గిరిజన సాంప్రదాయం ప్రకారం, అంతిమ సంస్కారం నిర్వహించారు. 20 ఏండ్లుగా దేవుడు కోడెను రైతులు తమ పొలాల్లోకి వచ్చినా ఏమీ అనేవారు కాదని, పిల్లలు సైతం దగ్గరికి వెళ్లినా వారిని పొడవడం లాంటిది చేసేది కాదని తండావాసులు కన్నీరు మున్నీరయ్యారు.

# రాష్ట్రంలో నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు





**మహాముత్తారం ఏప్రిల్ 4 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాటారంలో ప్రారంభించారు. నిరుపేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమని ఆయన అన్నారు. సన్న బియ్యం పంపిణీ చేయడంలో దేశంలోనే తెలంగాణ మొదటి రాష్ట్రమని శ్రీధర్ బాబు అన్నారు. ఇకనుండి కాటారం డివిజన్లోని వివిధ మండలలోని రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వంలో రేషన్ డీలర్లు భాగస్వాములను ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా సన్న బియ్యం పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా ఉన్నతాధికారులు, కాటారం డివిజన్ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల అధికారులు, రేషన్ డీలర్లు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బలగం సినిమా డైరెక్టర్ వేణుకు,ఝాన్సీరెడ్డి ఘన సన్మానం

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 04** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరాజేందర్ రెడ్డిని, ప్రముఖ సినీ దర్శకుడు, బలగం సినిమాలో నటుడుగా, దర్శకుడిగా పేరు తెచ్చుకున్న వేణు శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి,డైరెక్టర్ వేణుని గౌరవప్రదంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బలగం సినిమా ద్వారా గ్రామీణ జీవితాన్ని హృదయానికి హత్తుకునే విధంగా ప్రజలకు చేరువ చేయడంతో పాటు, కుటుంబ సంబంధాలను, విలువలను చక్కగా చిత్రీకరించినందుకు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..వేణు మరిన్ని మంచి సినిమాలు నిర్మించి, ప్రేక్షకులను అలరించాలి. భారతీయ సినీ రంగంలో మరింత గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు, అభిమానులు, సినీ ప్రేమికులు, ఇతర స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. వేణు తమపై చూపిన గౌరవానికి ధన్యవాదాలు తెలిపి, తన భవిష్యత్తు ప్రాజెక్టుల గురించి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ముక్య నాయకులు పాల్గొన్నారు.



# జనగామను సందర్శించిన ఎస్సి.కార్పొరేషన్ చైర్మెన్ నగరగారి.ప్రీతం





**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 4** ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరగారి ప్రీతం శుక్రవారం జిల్లాలోని రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామంలో కార్పోరేషన్ ద్వార అందజేసిన పాడిగెదెల పథకమును సందర్శించడం జరిగింధి. లబ్దిదారులతో పథకం గురించి చర్చించడం జరిగింది. అధే విదంగా ఎంపిడిఓ కార్యలయములోని రాజీవ్ యువవికాసం హెల్ప్ డెస్కు పరిశీలించారు. తగిన సూచనలిచ్చారు..మీసేవా కేంద్రాల్లో,జిరాక్స్ సెంటర్లోఅబ్యర్ధుల వద్ద అదనపురుసుము వసూల్చేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమములో చైర్మన్ వెంట ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవీలత, రఘునాథ పల్లి ఎంపిడిఓ శ్రీనివాస్,దేవర్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లా.శ్రీరాం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో పాశం సంజీవరెడ్డి సేవలు ఎనలేనివి

### జిల్లా విద్యాశాఖాధికారి ఎం.రాజేందర్

**మహాముత్తారం ఏప్రిల్ 4 నవభూమి:** ఉపాధ్యాయ వృత్తిలో పాశం సంజీవరెడ్డి సేవలు ఎనలేనివని జిల్లా విద్యాధికారి ఎం.రాజేందర్ అన్నారు. ఘనపురం మండలము చెల్పూర్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల రెండు రోజుల శిక్షణలో భాగంగా ఈ నెల పదవీ విరమణ పొందుతున్న మహాముత్తారం మండల విద్యాధికారి ములుగుపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం పాశం సంజీవరెడ్డి ని జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. డీఈఓ మాట్లాడుతూ..అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే వృత్తిలో లేదన్నారు. సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత వారికి దక్కుతుందని అన్నారు. వారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. సేవా భావముతో వారు పని చేసిన పాఠశాలల్లో స్కూల్ కాంప్లెక్సులోని పాఠశాలల అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పనిచేయలన్నారు. మండల విద్యాధికారిగా జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ అధికారి లక్ష్మన్, భూపాలపల్లి విద్యాధికారి దేవా నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అశోక్, అన్నపూర్ణ, శైలజ, రాజు, లక్ష్మణ్ బాబు, ప్రకాష్, అశోక్, ప్రసాద్ లు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వాలి

### ఎంపీడీవో శ్రీనివాస్ రావు



**మహాముత్తారం ఏప్రిల్ 4 నవభూమి:** మహాముత్తారం మండలంలో రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు వారి దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయం, హెల్ప్ డెస్క్ లో ఇవ్వాలని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఇప్పటివరకు 700 మంది దరఖాస్తు చేసుకోగా కార్యాలయమునకు వచ్చిన దరఖాస్తులు 120 మాత్రమే వచ్చావని, మిగతా దరఖాస్తులు రాలేదని, ఎవరైతే ఇవ్వలేదో వాళ్లు ఎంపీడీవో కార్యాలయంలో అందించాలని ఎంపీడీవో తెలియజేశారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి : మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**ములుగు-నవభూమి :** బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి సందర్భంగా ఈ నెల 27న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని మాజీఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడబీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ములుగు జిల్లా ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్(%ఖజ=%) నాయకత్వంలో జరుగుతున్న మహాసభను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా నుంచి రజతోత్సవ మహాసభకు 15వేల మంది తరలిరావాలని నాయకులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు నెరవేర్చడంలో , ప్రభుత్వాన్ని నడపడంలో విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు,రైతులు కేసీఆర్ పాలనను మళ్లీ కోరుకుంటున్నారని వెల్లడించారు. ములుగు జిల్లాలో పోలీస్ రాజ్యం నడిపిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల పైన అక్రమ కేసులు పెడుతు వేధిస్తున్నారని ఆరోపించారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని, రాష్ట్ర పార్టీ నాయకత్వం, జిల్లా నాయకత్వం అండగా ఉంటుందన్నారు. రైతు రుణమాఫీ సంపూర్ణంగా జరగలేదు. రైతులకు రైతు భరోసా ఇవ్వలేదు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో పేద వ్యవసాయ కూలీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సూచించారు. హైదరాబాదులో భూములు అమ్ముతూ హైడ్రా పేరుతో విధ్వంసాన్ని సృష్టిస్తు, కమిషన్ పాలనను కొనసాగిస్తున్న రేవంత్ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల నాయకులు , కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కోరారు.